రూ. 194.64 కోట్ల రుణమాఫీ

• కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, జూలై 18 (నమస్తే తెలంగాణ): జిల్లాలో 35,686 మంది రైతులకు రూ. 194.64 కోట్ల పంట రుణాల మాఫీ జరిగిందని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రుణమాఫీపై బ్యాంకర్లు, అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్ కార్డు కేవలం రైతు కుటుంబాలను గుర్తించేందుకు మాత్రమే పరిగణలోకి తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. రైతుల అనుమానాలను నివృత్తి చేసేందుకు ఆయా బ్యాంకుల్లో ఎంక్వరీ కౌంటర్లు ఏర్పాటు చేయాలని కోరారు.

మాట్లాడుతున్న కలెక్టర్

రైతులతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. రుణమాఫీపై అనుమానాలు నివృత్తి , సూచనలు, సలహాలు ఇచ్చేందుకు కలెక్టరేట్‌లోని జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బ్యాంకర్లు తప్పనిసరిగా నిబంధలను పాటించాలని నిర్దేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎల్‌డీఎం ఆంజనేయులు, జిల్లా వ్యవసాయ అధికారి బత్తుల శ్రీనివాస్, కేడీసీసీబీ సీఈవో సత్యనారాయణరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

తెలంగాణచౌక్,జూలై18: ఫీజురీ యింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని మంత్రి శ్రీధర్‌బాబుకు బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో బీసీ నాయకులు హైదారాబాద్‌లోని మంత్రి నివాసంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు వెల్లడించారు.

ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణచౌక్,జూలై18: ఆ శకార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని ఆశ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు శారద ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. కనీస వేతనం రూ. 18వేలు, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ రూ. 50లక్షల పెన్షన్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని కోరారు.

ప్రభుత్వ ఉద్యోగులపై వివక్ష తగదు

కలెక్టరేట్, జూలై 18: కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి మూలకారణమైన ఉద్యోగులపై ప్రభుత్వం వివక్ష చూపడం తగదని, రాష్ట్ర ప్రభుత్వోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బీ వెంకటరాజం ఆక్షేపించారు. రుణమాఫీ పథకంలో ఉద్యోగుల తల్లిదండ్రులను చేర్చకపోవడం శోచనీయమన్నారు. గురువారం నగరంలోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్యసమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనర్హులకు రేషన్‌కార్డులు, బినామీలకు రుణమాఫీ చేస్తున్న సర్కారు తమ కుటుంబాలకు మొండిచేయి చూపడం బాధాకరమన్నా రు. డీఏలు, పీఆర్సీపై ఏమాత్రం ఆలోచించకుండా, ఉద్యోగుల కుటుంబాలకు మాత్రం పథకాలను వర్తింపజేయకపోవడం సరికాదన్నా రు. సంఘం కార్యదర్శి రాము లు, కోశాధికారి లక్‌పతి, ప్రతినిధులు రాఘవరెడ్డి, మనోహర్, తేజస్విని, వెంకటేశ్వర్‌రావు, కిషన్, ప్రసాదరావు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సేంద్రియ ఉత్పత్తులతో జీవన ప్రమాణాల మెరుగు

• సీనియర్ సిటిజన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు సముద్రాల జనార్దన్‌రావు

కలెక్టరేట్, జూలై 18 : సేంద్రియ ఉత్పత్తుల వినియోగంతో మానవ జీవన ప్రమాణాలు మెరుగవుతాయని, సీనియర్ సిటిజన్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు సముద్రాల జనార్దన్‌రావు అన్నారు. గ్రామభారతి ఆధ్వర్యంలో గురువారంజడ్పీ క్వార్టర్స్‌లో గల వయోవృద్ధుల డేకేర్ సెంటర్‌లో నిర్వహించిన సేంద్రియ ఉత్పాదకాలతో పండే పంటల వినియోగంపై అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులచ్చే సేంద్రియ ఉత్పాదకాలను తమ ఇళ్లలో లోని పెరటి తోటలు, ఇతర పంటలకు కూడా వినియోగించుకోవచ్చన్నారు. ఈ అవగాహన సదస్సులో సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులు పెండ్యాల కేశవరెడ్డి, ఉప్పుల లక్ష్మయ్య, ఎలదాసరి లింగయ్య, రాజిరెడ్డి, మ ధుసూదన్‌రావు, జనార్దన్, పూర్ణచందర్‌రావు, మల్లికుదుర్ల వెంకటేశ్వర్లు, రామచంద్రారావు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీని నెరవేర్చాం

• ఎమ్మెల్యే కవ్వంపల్లి • మానకొండూర్, కరీంనగర్‌లో సంబురాలు

మానకొండూర్: సీఎం రేవంత్‌ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి, వెలిచాల

మానకొండూర్/రాంగనర్ జూలై 18: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు ప్రభుత్వం రూ. లక్ష వరకు పంట రుణాలను మాఫీ చేసిందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం మానకొండూర్ రైతువేదికలో అధికారులు, రైతులతో కలిసి సీఎం సందేశాన్ని తిలకించారు. అలాగే కరీంనగర్‌లో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పురం రాజేశం ఆధ్వర్యంలో ప్రధాన కూరగాయల మార్కెట్ వద్ద నిర్వహించిన సంబురాల్లో పాల్గొన్నారు. అంతకుముందు సదాశివపల్లి స్టేజి నుంచి బైక్‌ర్యాలీతో రైతువేదిక వద్దకు చేరుకున్నారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. కార్యక్రమాల్లో కరీంనగర్ కాంగ్రెస్‌పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు, పురుమళ్ల శ్రీనివాస్, కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, పులి ఆంజనేయులుగౌడ్, బోనాల శ్రీనివాస్, పడిశెట్టి భూమయ్య, వంగల విద్యాసాగర్, దన్నాసింగ్, షహే న్నా, నూనె గోపాల్‌రెడ్డి, కుంభాల రాజకుమార్, మూల రవీందర్‌రెడ్డి, గంగుల దిలీప్, పోరండ్ల రమేశ్, శ్రీరాముల రమేశ్ ,మూ ల జయపాల్,చింతల కిషన్, సుదర్శన్, ఏడీఏ శ్రీనివాస్, మానకొండూర్ ఏవో శ్రీనివాస్‌రెడ్డి, కిసాన్‌సెల్ మండలాధ్యక్షుడు రామిడి తిరుమల్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతు వేదికల్లో సంబురాలు..

కొత్తపల్లి/ మానకొండూర్/ చొప్పదండి/ హుజూరాబాద్: రైతులకు రూ. లక్ష పంట రుణమాఫీ నేపథ్యంలో కరీంనగర్‌జిల్లాలోని వివిధ క్లస్టర్లలోని రైతు వేదికల్లో కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. కొత్తపల్లి, చొప్పదండి, మానకొండూర్, వీణవంక, చామనపల్లి, గంగాధర, ఇల్లందకుంట, సైదాపూర్, శంకరపట్నం, కాచాపూర్, చిగురుమామిడి వేదికల ఆవరణలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

రాంనగర్: సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

కొందరికే రుణమాఫీ చేయడం దుర్మార్గం: సుంకె

గంగాధర, జూలై 18: ఎన్నికల సమయంలో రూ. 2 లక్షలలోపు రుణం తీసుకున్న రైతులందరికీ మాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కొర్రీలు పెడుతూ కొందరికే వర్తింపజేయడం దుర్మార్గమని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో 39 లక్షల మంది రుణమాఫీ కోసం ఎదురు చూస్తుండగా 11 లక్షల మందికే మాఫీ చేయడం అ న్యాయమన్నారు. 70 శాతం మందికి మాఫీ జరగలేదని, 10 శాతం మందికే రుణమాఫీ చేసి సంబురాలు చేసుకోవడం సిగ్గుచేటన్నారు. రైతులందరికీ రుణమాఫీ చే స్తానని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటనిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలు తగిన బుద్ధిచెబుతారని హెచ్చరించారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

• సీపీఐ జాతీయ నేత చాడ

చిగురుమామిడి, జూలై 18: కాంగ్రెస్ ఎన్నికల హామీ మేరకు రైతులందరికీ రుణమాఫీ చేయాలని సీపీఐ జాతీయ నేత చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఈ దిశగా అవసరమైతే నిబంధనలు సడలించాలని ప్రభుత్వానికి సూచించారు. గురువారం చిగురుమామిడిలో విలేకరులతో మాట్లాడారు. రైతు భరోసా కూడా అందరికీ వర్తింపజేయాలన్నారు. బ్యాంక్ అధికారులు క్రాప్ లోన్ ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

బాధితులకు పరామర్శ..

మండలంలోని గునుకులపల్లిలో ఇటీవల మృతి చెందిన ఆర్టీసీ డ్రైవర్ చిట్యాల మనోహర్‌రెడ్డి, రేకొండ లో మృతి చెందిన జినుకల మైసయ్య కుటుంబాలను చాడ వెంకటరెడ్డి పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వెంట సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందే స్వామి, గూడెం లక్ష్మి, మం డల కార్యదర్శి నాగేల్లి లక్ష్మిరెడ్డి, మాజీ కార్యదర్శి తేరాల సత్యనారాయణ, సింగిల్ విం డో డైరెక్టర్ చాడ శ్రీధర్‌రెడ్డి తమ్మిశెట్టి రవీందర్ కాంతాల శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

రుణమాఫీకి కొర్రీలు ఎందుకు?

మాట్లాడుతున్న మర్రి వెంకటస్వామి

తిమ్మాపూర్ రూరల్,జూలై 18: రైతులకు ఒకేదఫా రెండు లక్షల రుణమాఫీ అని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత కొర్రీలు ఎందుకు పెడుతున్నదని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ప్రశ్నించారు. ప్రభుత్వ వైఖరితో రైతులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. మండలంలోని పర్లపల్లిలో నిర్వహించిన పార్టీ కౌన్సిల్ మీటింగ్‌కు మర్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామంలో ర్యాలీగా వెళ్లి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు దాటినా ఆరు గ్యారెంటీల అమల్లో విఫలమైందని మండిపడ్డారు. రై తులకు మేలు చేసే విషయంలో చిత్తశుద్ధి ఉంటే షరతుల్లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీలు అమలు చేసేదాకా సీపీఐ పోరాటం ఆగదని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, మండల కార్యదర్శి బోయిని తిరుపతి, సహాయ కార్యద ర్శులు పిట్టల శ్రీనివాస్, సూర మల్లేశం, జిల్లా కార్యవర్గ సభ్యులు బొయిని అశోక్, గంగిపల్లి శంకర్, రాజ్‌కుమార్, రమేశ్ ఉన్నారు.

టీసీఎస్‌లో జ్యోతిష్మతి విద్యార్థులకు ఉద్యోగాలు

తిమ్మాపూర్ రూరల్, జూలై 18: మండలంలోని జ్యోతిష్మతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (అటానమస్) కళాశాల కు చెందిన ముగ్గురు విద్యార్థులు ఉదయ్ కుమార్, జీ ప్రశాంత్, కే . సాయి కృష్ణ టాటా కన్సల్టెన్సీ సర్వీస్ కంపెనీ లిమిటెడ్ లో గ్రేడ్ సీ1 లో సిస్టం ఇంజనీర్ గా ఉద్యోగాలు సాధించారు. వారి వార్షిక వేతనం రూ. 7 లక్షలు ప్యాకేజ్ అని కళాశాల చైర్మన్ జు వ్వాడి సాగర్‌రావు తెలిపారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను అభినందించారు. కష్టపడి చదివితే ఎంతటి ఉద్యోగం అయినా సాధించవచ్చని చెప్పారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలంటే కష్టపడి చదివి మంచి కంపెనీలో జాబ్‌లు పొందాలని సూచిం చారు. ఇందుకు తన సహకారం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ సెక్రటరీ జువ్వాడి సుమిత్ సాయి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే ఎస్ రావు, డీన్ అకాడమిక్ డాక్టర్ పీకే వైశాలి, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)

వావిలాలపల్లి బ్రాంచ్: కరీంనగర్
ఫోన్: 08782222099,
ఇమెయిల్: ubin0815837@unionbankofindia.bank

డిమాండ్ నోటీసు

ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ కొరకు SARFAESI యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రిందటు,

రుణగ్రహీత: మెస్సర్స్ మీనాక్షి పౌల్ట్రీ ఫార్మ్ చిరునామా : సర్వే నం. 1388, 1389 మరియు 1408, మానకొండూర్ గ్రామం మరియు మండల్, కరీంనగర్ జిల్లా. 505001 మరియు దాని పార్ట్‌నర్స్, 1) **శ్రీ బండ వీరేశం – మేనేజింగ్ పార్ట్‌నర్**, 2) **శ్రీమతి బండ విజయ లక్ష్మి – పార్ట్‌నర్**, 3) **శ్రీమతి తొడుపునూరి గీత – పార్ట్‌నర్**, 4) **శ్రీ తొడుపునూరి ఆశీష్ కుమార్ – పార్ట్‌నర్**, 5) **శ్రీమతి మడప్ సమత మనోహర్ రావు – పార్ట్‌నర్**, 6) **శ్రీ గదర్ల నారాయణ రెడ్డి – పార్ట్‌నర్**, 7) **శ్రీమతి గంప నర్సవ్వ – పార్ట్‌నర్**, 8) **శ్రీమతి బొందుగుల కవిత – పార్ట్‌నర్**, 9) **శ్రీ గొద్దర్ల ఉదయ్ కుమార్ – పార్ట్‌నర్**, **హామీదారు:** 1) **శ్రీ బండ వీరేశం తండ్రి బండ లక్ష్మీనారాయణ**, చిరునామా: ఫ్లాట్ నం. 508, శాతవాహన రెసిడెన్సి కట్టరాంపూర్, కరీంనగర్, కరీంనగర్, తెలంగాణ, 505001. 2) **శ్రీమతి బండ విజయ లక్ష్మి భర్త వీరేశం**, చిరునామా: ఫ్లాట్ నం. 508, శాతవాహన రెసిడెన్సి కట్టరాంపూర్, కరీంనగర్, కరీంనగర్, తెలంగాణ, 505001. 3) **శ్రీమతి తొడుపునూరి గీత భర్త టి.సతీష్**, చిరునామా: ఫ్లాట్ నం. 402, వినెయార్డ్ వైట్‌లైన్ అపార్ట్‌మెంట్, డిఫెన్స్ కాలనీ నియర్ నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ సికింద్రాబాద్, తెలంగాణ – 500047. 4) **శ్రీ తొడుపునూరి ఆశీష్ కుమార్ తండ్రి తొడుపునూరి రామాంజనేయులు**, చిరునామా1: ఇం.నెం. 9–5–201/1/A శివ నగర్, ప్రగతి నగర్, కరీంనగర్, తెలంగాణ – 505001. చిరునామా 2 : 8-7-168/1, HAL కాలనీ, RR నగర్ కాలనీ, VR స్వగృహ ఫుడ్స్ ఎదురుగా బోయిన్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ – 500011. 5) **శ్రీమతి మడప్ సమత మనోహర్ రావు భర్త జి. వీర రఘునందన్ రావు**, చిరునామా 1: ఇం.నం. 1–17 గడి మహెల్, మానకొండూర్, కరీంనగర్, తెలంగాణ – 505469. చిరునామా 2: రామ్మోహన్ రెసిడెన్సీ, స్ట్రీట్ నం. 8, కాకతీయహిల్స్, ఆర్‌చిడ్స్, ఇంటర్నేషనల్ స్కూల్ హైదరాబాద్, తెలంగాణ, తెలంగాణ – 500081. 6) **శ్రీ గదర్ల నారాయణ రెడ్డి తండ్రి గోపాల్ రెడ్డి**, చిరునామా : ఇం.నం. 3–7–283, వావిలాలపల్లి, కరీంనగర్, తెలంగాణ–505001. 7) **శ్రీమతి గంప నర్సవ్వ భర్త లక్ష్మీనారాయణ్**, చిరునామా : ఇం.నం. 3–5–210, అజ్మత్‌పురా, కరీంనగర్, తెలంగాణ–505001. 8) **శ్రీమతి బొందుగుల కవిత భర్త బి.హరికిషన్**, చిరునామా : ఇం.నం. 3–5–210, అజ్మత్‌పురా, కరీంనగర్, తెలంగాణ–505001. 9) **శ్రీ గొద్దర్ల ఉదయ్ కుమార్ తండ్రి నారాయణ రెడ్డి**, చిరునామా: ఇం.నం 3–7–283, వావిలాలపల్లి, కరీంనగర్, బిసైడ్ ICICI బ్యాంక్ లేన్, కరీంనగర్, తెలంగాణ–505001. 10) **జి. వీర రామకృష్ణా రావు తండ్రి లేట్ మాధవ రావు** చిరునామా : ఇం.నం. 1–17, హనుమాన్ టెంపుల్ దగ్గర, మానకొండూర్ గ్రామం మరియు మండల్, కరీంనగర్ జిల్లా,– 505469. 11) **జి.వీర రఘునందన్ రావు తండ్రి లేట్ మాధవ రావు** చిరునామా 1: ఇం.నం. 1–17, హనుమాన్ టెంపుల్ దగ్గర, మానకొండూర్ గ్రామం మరియు మండల్, కరీంనగర్ జిల్లా,– 505469. చిరునామా 2: రామ్మోహన్ రెసిడెన్సీ, స్ట్రీట్ నం. 8, కాకతీయహిల్స్, ఆర్‌చిడ్స్, ఇంటర్నేషనల్ స్కూల్ హైదరాబాద్, తెలంగాణ, తెలంగాణ – 500081. 12) **తొడుపునూరి సతీష్ కుమార్ తండ్రి తొడుపునూరి ఓంకారం** చిరునామా : ఫ్లాట్ నం. 402, వినెయార్డ్ వైట్‌లైన్ అపార్ట్‌మెంట్, డిఫెన్స్ కాలనీ నియర్ నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ సికింద్రాబాద్, తెలంగాణ – 500047.

సర్/మేడమ్,

అసలు రుణం/సదుపాయం మరియు/లేదా వాయిదాలు/వడ్డీ లేదా రెండూ తిరిగి చెల్లింపులో మీరు విఫలమైనందున, మరియు/లేదా RBI నియమాలకు మించిన కాలానికి ఖాతా క్రమరహితంగా ఉన్నందున వావిలాలపల్లి బ్రాంచితో **మెసర్స్ మీనాక్షి పౌల్ట్రీ ఫామ్** పేరున గల మీ ఖాతాలు 29.06.2024న NPAగా వర్గీకరించబడినది మరియు మీరు సంయుక్తంగా మరియు విడివిడిగా దిగువ తెలిపిన విధంగా **29.06.2024** నాటికి రూ. **3,13,21,814.11 (మూడు కోట్ల పదమూడు లక్షల ఇరవై ఒక్క వేల ఎనిమిది వందల పద్నాలుగు రూపాయల పదకొండు పైసలు మాత్రమే)** చెల్లించవల్సిందిగా మీకు తెలియజేయడమైనది.

సదుపాయం రకం	29.06.2024 నాటికి బకాయి మొత్తం	వర్తించని వడ్డీ	బ్యాంక్‌చే భరించబడిన ఖర్చులు/ చార్జీలు	మొత్తం బకాయిలు
CC లిమిట్	రూ. 2,00,00,000.00	0	అసలు ప్రకారం	రూ. 2,00,00,000.00 + 01-06-2024 నుండి చార్జీలు + వడ్డీ
టర్మ్ లోన్	రూ. 70,05,821.25	0	అసలు ప్రకారం	రూ. 70,05,821.25 + 01-06-2024 నుండి చార్జీలు + వడ్డీ
UGECL	రూ. 4,51,171.71	0	అసలు ప్రకారం	రూ. 4,51,171.71 + 01-06-2024 నుండి చార్జీలు + వడ్డీ
GCLE1	రూ. 38,64,821.15	0	అసలు ప్రకారం	రూ. 38,64,821.15 + 30-06-2024 నుండి చార్జీలు + వడ్డీ
మొత్తం బకాయిలు				3,13,21,814.11 + చార్జీలు + వడ్డీ

పలుమార్లు మేము డిమాండ్ చేసినప్పటికీ మీ ఖాతాలోగల రుణ బకాయి నిమిత్తం ఏ విధమైన మొత్తాన్ని మీరు చెల్లించలేదు మరియు మీరు మీ బకాయిలను చెల్లించలేదు.

ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా మీ పూర్తి రుణ బకాయిలను చెల్లించాల్సిందిగా మరియు మీ ద్వారా ఎగ్జిక్యూట్ చేయబడిన రుణ డాక్యుమెంట్ల నియమ నిబంధనల ప్రకారం నెలవారీ వాయిదాలతో వడ్డీ యొక్క కాంట్రాక్చువల్ రేట్ వంతున వడ్డీతో పాటుగా రూ. 3,13,21,814.11 (మూడు కోట్ల పదమూడు లక్షల ఇరవై ఒక్క వేల ఎనిమిది వందల పద్నాలుగు రూపాయల పదకొండు పైసలు మాత్రమే)ల మొత్తాన్ని చెల్లించాల్సిందిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) నిబంధనల ప్రకారం మిమ్మల్ని కోరడం జరిగింది. విఫలమైనచో సదరు చట్టం క్రింద ఇవ్వబడిన ఏదేని లేదా అన్ని హక్కుల్ని వినియోగించడం ద్వారా బ్యాంక్ పేరున మీ ద్వారా కల్పించబడిన దిగువ తెలిపిన సెక్యూరిటీల అమలుకు మేము కట్టుబడి ఉన్నాము.

ఆస్తుల వివరాలు

1. మెసర్స్ మీనాక్షి పౌల్ట్రీ ఫామ్‌కు సదరు ఆస్తిని లీజుకు ఇచ్చిన వారు శ్రీ గూడూరు వీరరఘునందన్ రావు తండ్రి స్వర్గీయ మాధవ రావు మరియు శ్రీ గూడూరు వీర రామకృష్ణా రావు తండ్రి స్వర్గీయ మాధవ రావు పేరున ఉమ్మడిగా గల, కరీంనగర్ జిల్లా, మానకొండూరు గ్రామం మరియు మండలం వద్ద గల, సర్వేనెం. 1388, 1389 మరియు 1408లో ఎక.3–37 గుంటలు విస్తీర్ణం భూమి మరియు మొత్తం పౌల్ట్రీ షెడ్లు, ఆస్తి సరిహద్దులు: తూర్పు: మానకొండూరు చెరువు, పడమర: ఇతరుల వ్యవసాయ భూమి, ఉత్తరం: గూడూరు వీర రామకృష్ణా రావు మరియు ఇతరుల వ్యవసాయ భూమి మరియు వారి స్వంత దారి, దక్షిణం: ఇతరుల వ్యవసాయ భూమి.
2. కరీంనగర్ జిల్లా, మానకొండూరు గ్రామం మరియు మండలం వద్ద గల, సర్వేనెం. 1388, 1389 మరియు 1408 వద్ద గల యూనిట్ మెసర్స్ మీనాక్షి పౌల్ట్రీ ఫామ్ యొక్క మొత్తం మెషినరీ, యూనిట్ గల ప్లాట్ సరిహద్దులు: తూర్పు: మానకొండూరు చెరువు, పడమర: ఇతరుల వ్యవసాయ భూమి, ఉత్తరం: గూడూరు వీర రామకృష్ణా రావు మరియు ఇతరుల వ్యవసాయ భూమి మరియు వారి స్వంత దారి, దక్షిణం: ఇతరుల వ్యవసాయ భూమి.
3. జి.నారాయణ రెడ్డి తండ్రి జి.గోపాల్ రెడ్డికి చెందిన, రంగారెడ్డి జిల్లా, మల్కాజ్గిరి జిల్లా, అల్వాల్ మున్సిపాలిటి పరిధిలో, కౌకూర్ గ్రామం, సురభి ఎన్‌క్లేవ్ వద్ద గల, సర్వేనెం. 8, 37 మరియు 38లో, 260 చ.గజాలు లేదా 217.36 చ.మీటర్లు విస్తీర్ణం, ఫ్లాట్ నెం.31 (పార్ట్) కలిగిన డోర్ నెం.4–2–52/31/1 నివాస భవనం ఆస్తి, సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.19 మరియు 20, పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్, ఉత్తరం: ప్లాట్ నెం.31 పార్ట్,దక్షిణం: పొరుగువారి భూమి.
4. బండ విజయ లక్ష్మికి చెందిన, సబ్ జిల్లా మరియు జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్ పరిధిలో, సిటీ మున్సిపల్ కార్పొరేషన్ కరీంనగర్ పరిధిలో, కరీంనగర్ సిటీ, కట్టరాంపూర్ లొకాలిటీ వద్ద గల, సర్వేనెం.889 మరియు 891లో ''శాతవాహన రెసిడెన్సీ''కి చెందిన, ఈ ఫ్లాట్‌లో ఏర్పాటుచేయబడిన సెల్లార్‌లో (60.00 చ.అ.) కార్ పార్కింగ్ ఏరియాకు అదనంగా, నాలుగవ అంతస్తులో ఆర్‌సిసి స్ట్రక్చర్, (కామన్ ఏరియాలు కలిపి), 1380 చ.అ. ప్లింత్ ఏరియా గల, మున్సిపల్ డోర్ నెం.8–2–461/51 కలిగిన, ఫ్లాట్‌నం.508, ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ మరియు తర్వాత ఫ్లాట్ నెం.506, ఉత్తరం: ఖాళీ, దక్షిణం: కారిడార్.
బిల్డింగ్ గల మొత్తం ప్లాట్ సరిహద్దులు: తూర్పు: 40 అ.వెడల్పు రోడ్ (స్టేడియం నుండి పి.జి కాలేజ్ రోడ్), పడమర: 20 అ.వెడల్పు రోడ్, దక్షిణం: కె.నారాయణ మరియు రాములు ఇల్లు.
5. టి.సతీష్ కుమార్ తండ్రి తొడుపునూరి ఓంకారం పేరున గల, రంగారెడ్డి జిల్లా, మల్కాజ్గిరి మున్సిపాలిటి పరిధి, డిఫెన్స్‌కాలని వద్ద గల, సర్వే నెం.218/1 క్రింద, ఏర్పాటుచేయబడిన పార్కింగ్ ఏరియాలో కేటాయించబడిన కార్ పార్కింగ్ 100 అ.తో సహా, 700 చ.గజాలు లేదా 585.20 చ.మీటర్లు విస్తీర్ణపు మొత్తం భూమిలో 43.41 చ.గజాలు లేదా 36.29 చ.మీటర్లు అవిభాజ్య వాటాతో ఆవరణ నెం.లు 37–34 మరియు 37–35, ప్లాట్‌నం.లు 341 మరియు 343పై, ''వైట్ లైన్'' రెసిడెన్సియల్ కాంప్లెక్స్‌లో నాల్గవ అంతస్తులో సూపర్ బిల్టప్ ఏరియా 1405 చ.అ. కలిగిన, నివాస ఫ్లాట్ నెం.402 యావత్తు, ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఖాళీ మరియు కారిడార్, పడమర: ఖాళీ, ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ మరియు లిఫ్ట్. కాంప్లెక్స్ సరిహద్దులు: తూర్పు: ప్లాట్‌నెం.345, పడమర: ప్లాట్‌నెం.339, ఉత్తరం: ప్లాట్ నెం.లు 342 మరియు 344 దక్షిణం: 60 అ.వెడల్పు రోడ్ .

ఈ నోటీసు స్వీకరణ తర్వాత బ్యాంక్ యొక్క ముందస్తు రాతపూర్వక ఆమోదం లేకుండా నోటీసులో వివరించబడిన ఏవేని సెక్యూర్డ్ అసెట్లను అమ్మకం ద్వారా కానీ, లీజు ద్వారా కానీ లేదా ఇతర విధంగా కానీ మీరు బదిలీ చెయ్యరాదని మిమ్మల్ని కోరడమైనది.

సదరు చర్యలు చేపట్టు నిమిత్తం అయిన చార్జీలు, ఖర్చులు సెక్యూర్డ్ అసెట్ల అమ్మకం ప్రొసీడ్స్ నుండి రాబట్టుకొనడం జరుగుతుంది మరియు అమ్మకం ప్రొసీడ్స్ ద్వారా బ్యాంక్ యొక్క పూర్తి బకాయి వసూలు కానియెడల, మిగిలిన మొత్తం కొరకు అన్ని వ్యయాలు మరియు పరిణామాలన్నింటి కొరకు మిమ్మల్ని సంయుక్తంగా మరియు విడివిడిగా బాధ్యుల్ని చేస్తూ, న్యాయస్థానం సమక్షంలో మరియు/ లేదా డెట్ రికవరీ ట్రిబ్యునల్ సమక్షంలో మీపై తగిన చట్టబద్ధమైన చర్య చేపట్టడం జరుగుతుంది.

చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనల క్రింద, సెక్యూర్డ్ ఆస్తుల విక్రయం లేదా అసైన్‌మెంట్, లీజు రూపంలో బదిలీ చేయుట కొరకు ప్రైవేట్ ట్రీటీ లేదా ప్రజల నుండి టెండరు లేదా కొటేషన్లు కోరడం లేదా బహిరంగ వేలం కోసం, ప్రకటన ప్రచురణ తేదీకి ముందు ఏ సమయంలోనైనా బ్యాంక్‌చే భరించబడిన ఖర్చులు మరియు చార్జీలు, వ్యయాలన్నింటితో కలుపుకొని బ్యాంక్ బకాయిలు చెల్లించుట ద్వారా మీకు విమోచన హక్కు లభిస్తుందని గమనించగలరు.

ఏదేని ఇతర చట్టం క్రింద లభ్యమయ్యే బ్యాంక్ యొక్క హక్కులకు ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు జారీ చేయబడినది.

తేదీ: 01.07.2024, (సతీష్ శుక్ల)
ప్రదేశం: కరీంనగర్ చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి

నమస్తే తెలంగాణ CLASSIFIED

OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

CHANGE OF DATE OF BIRTH
★I, **YELLALA BHARATHI MOTHER** of No. 16122727H, Rank: NK, Name: **YELLALA KIRAN KUMAR,** R/o. H.No.4-64/6/3, Village: Porandla, Mandal: Thimmapur, Dist: Karimnagar, State: Telangana, Pin:505469, My Correct Date of Birth is 01/01/1974 but not 08/06/1974 vide affidavit dated 18/07/2024, Henceforth My Date of Birth is 01/01/1974 for all Purposes.
NTK-0000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571

శభాష్ చైత్రీని

• కరాటేలో సాధన స్కూల్ విద్యార్థిని సత్తా
• అభినందించిన సీపీ మహంతి

చైత్రీనిని అభినందిస్తున్న సీపీ అభిషేక్ మహంతి

కమాన్‌చౌరస్తా, జూలై 18: పోలీస్ అన్యువల్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా కరాటేలో అత్యంత ప్రతిభచూపిన జ్యోతినగర్ సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో 9వ తరగతి విద్యార్థిని ఎం చైత్రీనిని కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి అభినందించారు. అప్రిసియేషన్ సర్టిఫికెట్ కూడా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సీహెచ్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మూడేండ్ల నుంచి కరాటే వివిధ కాంపిటీషన్స్‌లో ఎన్నో గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ సాధించిన విద్యార్థినిని సీపీ ప్రత్యేకంగా అభినందించారని తెలిపారు. ఇక్కడ పాఠశాల ప్రిన్సిపాల్ వీ కుమారస్వామి, హెచ్‌ఎం ధనలక్ష్మి, పీఈటీ గోలి నరేందర్, కరాటే మాస్టర్ పుల్లూరి శ్రీనివాస్ ఉన్నారు.

విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎక్సైజ్ సీఐ, హెచ్‌ఎం

చొప్పదండి, జూలై 18:విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలని కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ సీఐ ఏ అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. చొప్పదండిలోని హరికిషన్ ఇప్పనపల్లి బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వైద్యుల రాజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన 'గంజాయి వద్దు ఆరోగ్యం ముద్దు' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను విడమరిచి చెప్పారు. మత్తుకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై లక్ష్మణ్, హెడ్ కానిస్టేబుల్ భూమయ్య, కానిస్టేబుళ్లు అశోక్, అనిల్, స్వప్న, టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే విద్యుత్ ప్రమాదాలకు అడ్డుకట్ట

ముకరంపుర, జూలై 18: వినియోగదారుల అప్రమత్తతోనే విద్యుత్ ప్రమాదాలకు అడ్డుకట్ట వేయవచ్చని ఎన్పీడీసీఎల్ కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ వీ గంగాధర్ అన్నారు. వర్షాలు కురుస్తున్న ప్రస్తుత తరుణంలో ప్రమాదాల నివారణకు తీసు కోవాల్సిన జాగ్రత్తలను గురువారం వివరించారు. బట్టలు ఆరవేసే జీఐ దండెం వైర్ల కు బదులు ప్లాస్టిక్ తాడు ఉపయోగించాలని, ఇంటి ముందుడే రేకులకు విద్యుత్ సరఫరా అయ్యే తీగలను దండెలు, రేకులకు తగలకుండా చూడాలన్నారు. గృహాల్లో నాణ్యమైన పరికరాలు, రైతులు స్విచ్ బోర్డు, మోటార్ స్టార్టర్ వద్ద ఎర్తింగ్ చేయాలని కోరారు. రైతులు అర్హత కలిగిన ఎలక్ట్రీషియన్ తో మరమ్మతులు చేయించాలని, వర్షాలు పడే సమయంలో తడి స్తంభాలు ముట్టుకోవద్దని, పశువులు ట్రాన్స్ ఫార్మర్, స్తంభాల దగ్గరికి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. పంటల చుట్టూ రక్షణకు విద్యుత్ ఫెన్సింగ్ వేయడం, చేపలు పట్టేందుకు విద్యుత్ ప్రసారం ఉన్న తీగలు నీటిలో వేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

హుజూరాబాద్,జూలై18: పట్టణంలోని పాపారావు బొందలో ఈ నెల 16 రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన చిరు వ్యాపారులను బుధవారం ప్రముఖ సామాజికవేత్త సబ్బని వెంకట్ పరామర్శించారు. 31 మంది బాధితులకు రూ 5వేల చొప్పున ఆర్థిక సాయం చేశారు. టీఆర్‌పీఎస్ జిల్లా కోకన్వీనర్ చిలక మారి శ్రీనివాస్. పద్మశాలీ సంఘం మండలాధ్యక్షుడు సంగెం సత్యనారాయణ, కౌన్సిలర్లు కేసిరెడ్డి లావణ్య, రజక సంఘం నేత కొలిపాక శంకర్ ఉన్నారు.


బాధితులకు చెక్కులు అందిస్తున్న వెంకట్

నిరుపేద దహన సంస్కారాలకు చేయూత

చొప్పదండి,జూలై18: పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురు వీదిలో నివాసం ఉంటున్న జంగం తార అనే నిరుపేద ఒంటరి మహిళ మృతి చెందింది. వారి సమీప బంధువులు దహన సంస్కారాలకు గాను ఆర్థిక సహాయం గురించి రామకృష్ణ సేవా సమితిని సంప్రదించారు. గురువారం రామకృష్ణ సేవా సమితి సభ్యులు రూ. 5వేలు సేవా సమితి ప్రధాన సలహాదారు కొల్లూరి ఆనందం చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు కొక్కుల కనకయ్య, కార్యదర్శి సిరిపురం గంగారాం పాల్గొన్నారు. అలాగే సంతోష్‌నగర్‌కు చెందిన బుర్ర రాజు మరణించగా, ఆయన కుటుంబానికి యూత్ సభ్యులు రూ. 5600 అందించారు.

ఆర్ఐలు, జేఏల బదిలీ

కార్పొరేషన్, జూలై 18: కరీంనగర్ నగరపాలక సంస్థలో పని చేస్తున్న పలువురు ఆర్ఐలు, జూనియర్ అసిస్టెంట్లను బదిలీ చేస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్ఐలు ఖలీల్, శ్రీకాంత్, రషీద్‌ను హుజూరాబాద్ మున్సిపాలిటీకి, శ్రీనివాసులను సిరిసిల్లకు ట్రాన్స్‌ఫర్ చేశారు. జూనియర్ అసిస్టెంట్లు అనురాధ, మల్లేశం, బిల్ కలెక్టర్ శంకర్‌ను హుజూరాబాద్, రమాదేవిని చొప్పదండికి బదిలీ చేశారు.

కుక్కదాడిలో మున్సిపల్ సిబ్బందికి గాయాలు

హుజూరాబాద్‌రూరల్, జూలై18: పట్టణంలోని బుధవారం తెల్లవారుజామున పిచ్చికుక్కదాడిలో 5గురు మున్సిపల్ కార్మికులకు గాయాలయ్యాయి. వీరిని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మంగళవారం ఇదే పిచ్చికుక్క 22 మందిపై దాడి చేసిన విషయం తెలిసిందే.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

గన్నేరువరం,జూలై 18 :తిమ్మాపూర్ మండలం వచ్చునూరు గ్రామానికి చెందిన కుంభం రవి ఈ నెల 3న గన్నేరువరం మండలం హన్మజీపల్లి కి వెళ్తుండగా ఫోన్ పోగొట్టుకున్నారు. గన్నేరువరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యా దు చేయగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చేసి గురువారం ఎస్ఐ నరేశ్ బాధ్యుడికి అందజేశారు.

ఎంఐఎంను బలోపేతం చేయాలి

కలెక్టరేట్, జూలై 18: రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎంఐఎం పార్టీనీ క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని పార్టీ రాష్ట్ర సభ్యత నమోదు ఇన్‌చార్జి సమద్ బిన్ అబ్దాద్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లాకేంద్రంలోని దారుస్సలాంను సందర్శించి, ఎంఐఎం కార్పొరేటర్లు, నగర కమిటీ నాయకు లు, డివిజన్ల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తలు కలిసికట్టుగా శ్రమించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయానికి ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలని దిశానిర్దేశం చేశారు. కాగా, కరీంనగర్ దారుస్సలాంకు మొట్ట మొదటిసారిగావచ్చిన సమద్ బిన్ అబ్దాద్‌కు, పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పూల మాలలు, శాలువాలతోఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, నగర నాయకులు సయ్యద్ బర్కత్ అలీ, సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి, ఆతిఫ్ ఆతిన, ఇబ్రహీం నాయకులు అలిబాబా, అజర్, సాజిద్, వాజిద్, ఫసియుద్దీన్ ఖాలీద్, సాజిద్ మాజిద్, అసిమ్ పాల్గొన్నారు.